వాయిస్ అఫ్ ప్రజలు
# వాయిస్ టుడే
TGTEL/25/A2649
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం – మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, జనవరి 1, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హైదరాబాద్‌లో కొందరు కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నారు: జీహెచ్ఎంసీ కమిషనర్

- పరిశుభ్రతలో నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యమన్న ఆర్వీ
- స్వఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్న కరన్
- గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2 వేల కిలోమీటర్లకు పెరిగిందని వెల్లడి

## జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్



- సీనియర్ కాంగ్రెస్ నేత జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- మోకాలి శస్త్రచికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న జానారెడ్డి
- హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి యోగక్షేమాలు కనుక్కున్న సీఎం
- భేటీకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్న వైనం

# నిర్లక్ష్యానికి బలైన నేతన్నల అపెరల్ పార్క్

- కాంగ్రెస్ వైఖరితో అసాంఘిక శక్తులకు కేంద్రంగా మారిన సిరిసిల్ల ప్రాజెక్టు
- 'వర్కర్ టు ఓనర్' విప్లవాత్మక పథకాన్ని పక్కన పెట్టారు: కేటీఆర్
- సంక్రాంతి తర్వాత 10 వేల మంది నేతన్నలతో ఉద్యమానికి సిద్ధం



సిరిసిల్ల, జనవరి 1: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేత కార్మికులను యజమానులుగా మార్చాలన్న సంకల్పంతో రూ.400 కోట్లతో నిర్మించిన సిరిసిల్ల అపెరల్ పార్క్.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రస్తుతం అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వహణ లేక పిచ్చిమొక్కలు పెరిగి, చెత్త పేరుకుపోయి, తొండలు గుడ్లు పెట్టే స్థితికి పార్క్ చేరిందని ఆయన విమర్శించారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అపెరల్ పార్క్‌ను సందర్శించిన అనంతరం కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్ల వేలాది నేతన్నల భవితవ్యంతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు.


**నేతన్నల కోసం కేసీఆర్ చూపిన చిత్తశుద్ధి**

గతంలో సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు సంభవించిన సమయంలో ఉద్యమనేతగా ఉన్న కేసీఆర్ చలించిపోయి వారి సంక్షేమానికి రూ.50 లక్షలు అందించారని కేటీఆర్ గుర్తు చేశారు. "తెలంగాణ వచ్చే వరకు ధైర్యంగా ఉండండి.. మిమ్మల్ని ఆదుకుంటాం" అంటూ కేసీఆర్ ఇచ్చిన మాటను ముఖ్యమంత్రిగా నిలబెట్టుకున్నారని చెప్పారు. నేతన్నలకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు

(మిగతా 2వ పేజీలో)

## 2025 ఏడాది విధ్వంసం నుంచి
# వికాసం వైపు గొప్ప మలుపు


- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- డబుల్ డిజిట్ వృద్ధి, గూగుల్ వంటి పెట్టుబడులు సాధించామని వెల్లడి
- 2026లో రెట్టింపు సంతోషం, అభివృద్ధి అందిస్తామని హామీ
- ప్రజల సహకారంతోనే ఈ ప్రగతి సాధ్యమైందని కృతజ్ఞతలు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికీ 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గడిచిన 2025 సంవత్సరం కూటమి ప్రభుత్వ పాలనలో ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, రాబోయే ఏడాదిలో ప్రజలకు రెట్టింపు సంతోషం, సంక్షేమం, అభివృద్ధి అందించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. 2025 సంవత్సరం పనితీరును సమీక్షిస్తూ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

(మిగతా 2వ పేజీలో)


## ఈడీ సోదాలు.. ఢిల్లీలో రూ.5 కోట్ల నగదు, 8 కోట్ల ఆభరణాలు స్వాధీనం



- మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్
- ప్రస్తుతం పరారీలో ఉన్న ఇంద్రజిత్ సింగ్ యాదవ్
- సన్నిహితుడి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ
- నగదు, ఆభరణాలు, రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు స్వాధీనం

## తెలంగాణలో ఇంటర్నెట్ విప్లవం
# పల్లెల్లోనూ 5జీ 'వైర్‌లెస్' సేవలు!

- శాటిలైట్ ఇంటర్నెట్ కోసం ఎలాన్ మస్క్ 'స్టార్‌లింక్'తో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు
- కేబుల్ వెళ్లలేని 690 అటవీ, మైనింగ్ గ్రామాలకు అంతరిక్షం నుంచి నెట్ సేవలు
- దేశంలోనే తొలిసారిగా మధిరలో 'వైర్‌లెస్ 5జీ' పైలట్ ప్రాజెక్ట్
- మొబైల్, టీవీ, ల్యాప్‌టాప్‌లకు హైస్పీడ్ డేటా
- సంక్రాంతి నుంచే శ్రీకారం



తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ప్రతి గడపకూ హైస్పీడ్ ఇంటర్నెట్ అందించడమే లక్ష్యంగా 'టీ–ఫైబర్' ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోంది. కేవలం కేబుల్ ద్వారానే కాకుండా, వైర్‌లెస్, శాటిలైట్ సాంకేతికతను జోడించి 'డిజిటల్ తెలంగాణ' కలను సాకారం చేసేందుకు అడుగులు వేస్తోంది. భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా కేబుల్ వేయడం సాధ్యం కాని 690 గ్రామాలను ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా అటవీ ప్రాంతాలు, మైనింగ్ జోన్లలో ఉన్న ఈ పల్లెలకు ఇంటర్నెట్ అందించేందుకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' కంపెనీతో ప్రభుత్వం మంతనాలు జరుపుతోంది. శాటిలైట్ ద్వారా నేరుగా ఇంటర్నెట్ అందించే ఈ సాంకేతికతపై టీ–ఫైబర్ అధికారులు ఇప్పటికే రెండుసార్లు స్టార్‌లింక్ ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ ఒప్పందం ఖరారైతే, ఏజెన్సీ ప్రాంతాలు, మారుమూల తండాల్లోనూ ఇంటర్నెట్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తుంది.

**మధిరలో దేశానికే ఆదర్శం**


వైర్‌లెస్ 5జీ సేవలను గ్రామీణ స్థాయిలో ప్రవేశపెడుతున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవబోతోంది. ఖమ్మం జిల్లా

(మిగతా 2వ పేజీలో)





## జపాన్‌లో భూకంపం



- నోడా ప్రాంతంలో భూకంపం
- రిక్టర్ స్కేలుపై 6 తీవ్రతతో భూకంపం
- నోడాకు 91 కిలోమీటర్ల దూరంలో, 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం

# ఈడీ సోదాలు.. ఢిల్లీలో రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల ఆభరణాలు స్వాధీనం

**మనీలాండరింగ్ కేసులో నిందితుడిగా ఉన్న హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్**

**ప్రస్తుతం పరారీలో ఉన్న ఇంద్రజిత్ సింగ్ యాదవ్**

**సన్నిహితుడి నివాసంలో సోదాలు నిర్వహించిన ఈడీ**

**నగదు, ఆభరణాలు, రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలు స్వాధీనం**




మనీలాండరింగ్ కేసులో భాగంగా ఢిల్లీలోని ఓ నివాసంలో ఈడీ అధికారులు జరిపిన సోదాల్లో సుమారు రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వెండి ఆభరణాలు, అలాగే రూ.35 కోట్ల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక సూట్‌కేసులోనే రూ.8.80 కోట్ల విలువైన బంగారం, వజ్రాభరణాలను గుర్తించారు. హర్యానాకు చెందిన ఇంద్రజిత్ సింగ్ యాదవ్ పలు మనీలాండరింగ్ కేసుల్లో నిందితుడు. యూఏఈ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఇతను ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని అతని సన్నిహితుడు అమన్ కుమార్ నివాసంలో సోదాలు నిర్వహించగా, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు, ఆస్తి పత్రాలు లభ్యమయ్యాయని ఈడీ అధికారి ఒకరు తెలిపారు. ఇంద్రజిత్ ప్రస్తుతం పరారీలో ఉన్నాడని వెల్లడించారు. దోపిడీ, ఫైనాన్షియర్ల కోసం సెటిల్‌మెంట్లు, బెదిరింపు చర్యలకు సంబంధించి హర్యానా, ఉత్తర ప్రదేశ్ పోలీసులు అతనిపై 14కు పైగా ఎఫ్ఐఆర్‌లు, ఛార్జ్‌షీట్‌లు దాఖలు చేశారని తెలిపారు.

# నిర్లక్ష్యానికి బలైన నేతన్నల అపెరల్ పార్క్

బతుకమ్మ చీరల పథకాన్ని ప్రారంభించి, రూ.3,400 కోట్లతో రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చీరలను పండుగ కానుకగా అందించామని తెలిపారు. ఈ పథకం వల్ల గతంలో రూ.7%--%8 వేలే సంపాదించే నేత కార్మికులు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఆదాయం పొందారని వివరించారు.

**అదుతేమైన 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని పక్కన పెట్టారు**

సిరిసిల్లలో కార్మికులు, మధ్యతరగతి వర్గాలు, పెట్టుబడిదారులుగా ఎదిగిన యజమానులు ఉన్నారని కేసీఆర్ గుర్తించి, కార్మికులను పవర్‌లూమ్స్ యజమానులుగా మార్చాలనే అదుతే ఆలోచనతో 200 ఎకరాల్లో 50 షెడ్లను నిర్మించామని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వ వస్త్రోత్పత్తి ఆర్డర్లు ఇచ్చి శాశ్వత ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో తొలి దశలో 1,500 మంది నేతన్నలను ఓనర్లుగా మార్చేందుకు ప్రణాళిక రూపొందించామని చెప్పారు. తిరుపూర్ తరహాలో సిరిసిల్లను వస్త్రోత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలన్న ఆకాంక్షను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పూర్తిగా పక్కన పెట్టిందని మండిపడ్డారు.

**బీఆర్ఎస్ హయాంలో పూర్తి 'ఆసరా'**

బీడీలు చుట్టే మహిళల ఆరోగ్యం దెబ్బతింటోందని భావించి, బీఆర్ఎస్ పాలనలో 4.50 లక్షల బీడీ కార్మికులకు ఆసరా పెన్షన్లు ఇచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. వారికి మెరుగైన ఉపాధి కల్పించేందుకు అపెరల్ పార్క్‌లో గ్రీన్‌నీడిల్, టెక్స్‌ఫోర్ట్ యూనిట్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ యూనిట్ల ద్వారా 2,500 మంది మహిళలకు నెలకు రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు ఉపాధి లభించేలా ఒప్పందాలు జరిగినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పరిశ్రమ కూడా సిరిసిల్లకు రాలేదని ఆరోపించారు. నేతన్నల కోసం నిర్మించిన వర్క్‌షెడ్లు ఇప్పుడు వడ్ల గోదాములుగా మారాయని, మరికొన్ని షెడ్లను ప్రైవేటు సంస్థలకు గోదాములుగా అప్పగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని కేటీఆర్ విమర్శించారు.

**సంక్రాంతి తర్వాత నేతన్నల మహాధర్నా**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిరసనగా సంక్రాంతి తర్వాత సిరిసిల్లలో 10 వేల మంది



నేతన్నలతో అపెరల్ పార్క్‌లో మహాధర్నా నిర్వహిస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలోనూ ప్రస్తావిస్తానని, వర్కర్లను ఓనర్లుగా మార్చే విధంగా షెడ్లు కేటాయించి, బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ తదితరులు పాల్గొన్నారు.

**జాతివివక్ష ఘోరమైన నేరం: కేటీఆర్**

డెహ్రాడూన్‌లో త్రిపురకు చెందిన ఎంబీఏ విద్యార్థిని ఏంజెల్ చక్మా హత్య ఘటనను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. జాతివివక్ష భారత రాజ్యాంగ విలువలకు విరుద్ధమని, వివక్షతో కూడిన మాటలు, ప్రవర్తనలను నేరంగా పరిగణించేలా కఠిన చట్టాలు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

# తెలంగాణ ఉద్యోగులకు శుభవార్త... పెండింగ్ బిల్లులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**డిసెంబర్ నెలకు సంబంధించి రూ.713 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం**

**పెండింగ్ బిల్లులు రూ.10 వేల కోట్లకు చేరడంతో ఆందోళన చేపట్టిన ఉద్యోగులు**

**ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తున్న ప్రభుత్వం**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లుల్లో భాగంగా డిసెంబర్ నెలకు సంబంధించిన రూ.713 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. ఉద్యోగ సంఘాలతో కుదిరిన ఒప్పందం ప్రకారం, ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆర్థిక శాఖాధికారులను ఈ నెల నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. గత కొన్నేళ్లుగా ఉద్యోగుల గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, అడ్వాన్సులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంతో సుమారు రూ.10 వేల కోట్లకు చేరాయి. ఈ సమస్యపై ఉద్యోగ సంఘాలు జూన్ నెలలో ఆందోళన చేపట్టాయి. ప్రతి నెల రూ.700 కోట్లు చెల్లిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మొదటి విడతగా జూన్ నెలాఖరులో రూ.183 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం, ఆగస్టు నుంచి ప్రతి నెల రూ.700 కోట్లు విడుదల చేస్తోంది.

## స్కిల్స్ యూనివర్సిటీలో వెయ్యి మందికి చేరిన శిక్షణ పొందిన విద్యార్థులు

**పీపీపీ విధానంలో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణ**

**రేవంత్ ఛాన్సలర్‌గా, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వైస్ ఛాన్సలర్‌గా స్కిల్స్ యూనివర్సిటీ**

**పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్‌కు ఛైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా**

హైదరాబాద్‌లోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన విద్యార్థుల సంఖ్య వెయ్యికి చేరుకుంది. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాన్ని అందించే లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీకి గత ఏడాది ఆగస్టు 1న శంకుస్థాపన చేశారు. ఈ యూనివర్సిటీని పీపీపీ విధానంలో నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛాన్సలర్‌గా, విశ్రాంత ఐఏఎస్ అధికారి సుబ్బారావు వైస్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డ్ ఆఫ్ మేనేజ్‌మెంట్ యూనివర్సిటీని పర్యవేక్షిస్తోంది. పారిశ్రామికవేత్తలతో కూడిన బోర్డుకు ఆనంద్ మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీలో తాత్కాలిక క్యాంపస్ నిర్వహిస్తున్నారు. లాజిస్టిక్స్, హెల్త్‌కేర్, లైఫ్ సైన్సెస్, ఫార్మా, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో స్వల్పకాలిక, సర్టిఫికేషన్ కోర్సుల ద్వారా శిక్షణ ఇస్తున్నారు. మైక్రోసాఫ్ట్, రెడ్డీస్ ల్యాబ్స్, ఏఐజీ, అపోలో ఆసుపత్రులు, జీఎంఆర్ కార్గో వంటి సంస్థలు యూనివర్సిటీలో భాగస్వామ్యమయ్యాయి.


## హైదరాబాద్‌లో కొందరు కట్టాల్సిన ఆస్తి పన్ను కంటే తక్కువగా చెల్లిస్తున్నారు: జీహెచ్ఎంసీ కమిషనర్

**పరిశుభ్రతలో నగరాన్ని అగ్ర స్థానంలో నిలపడమే లక్ష్యమన్న ఆర్వీ**

**స్వఛ్ఛసర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకు సాధించిందన్న కర?న్**

**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 2 వేల కిలోమీటర్లకు పెరిగిందని వెల్లడి**

హైదరాబాద్ నగరంలో కొందరు ఆస్తి పన్నును తక్కువగా చెల్లిస్తున్నట్లు గుర్తించామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆస్తి పన్ను వసూళ్లపై భారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. రానున్న 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఏకంగా రూ.3,000 కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర?న్ బుధవారం ప్రకటించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ఇప్పటికే రూ.1,512 కోట్లు వసూలు చేశామని, ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం అధికమని ఆయన వెల్లడించారు. నగరంలో ఇటీవల నిర్వహించిన జీఐఎస్ ఆధారిత సర్వేలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయని కమిషనర్ తెలిపారు. ఈ సర్వేలో 1.02 లక్షలకు పైగా ఆస్తులు పన్ను పరిధిలో లేవని లేదా తక్కువ పన్ను చెల్లిస్తున్నాయని గుర్తించినట్లు వివరించారు. ఈ ఆస్తుల ద్వారా అదనంగా రూ.500 కోట్ల వరకు ఆదాయం సమకూరే అవకాశం ఉందని, ఈ అంచనాలతోనే వచ్చే ఏడాది లక్ష్యాన్ని పెంచినట్లు పేర్కొన్నారు. అదే సమయంలో, ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయిన వారికి జీహెచ్ఎంసీ 'వన్-టైమ్ సెటిల్మెంట్' (ఓటీఎస్) పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద, పేరుకుపోయిన వడ్డీలో 10% మొత్తాన్ని అసలుతో పాటు ఒకేసారి చెల్లిస్తే, మిగిలిన 90% వడ్డీని మాఫీ చేయనున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా వచ్చిన పట్టణ స్థానిక సంస్థలకు కూడా ఈ ఓటీఎస్ వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ చరిత్రలోనే తొలిసారిగా రూ.2,000 కోట్ల మైలురాయిని దాటి రికార్డు స్థాయిలో పన్ను వసూలు చేసింది. పెరిగిన ఆదాయంతో నగరంలో రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల పనులను మరింత వేగవంతం చేయనున్నట్లు అధికారులు తెలిపారు.పరిశుభ్రతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యంగా 2026లో కృషి చేస్తామని ఆయన అన్నారు. 2025 స్వఛ్ఛసర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో జీహెచ్ఎంసీ ఆరో ర్యాంకును సాధించిందని గుర్తు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 650 చదరపు కిలోమీటర్ల నుంచి దాదాపు 2 వేల కిలోమీటర్ల వరకు విస్తరించిందని అన్నారు. వార్డులు కూడా 150 నుంచి 300కు పెరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పారిశుధ్యంపై 300 వార్డుల్లో నిరంతరం ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి రూ.3 వేల కోట్ల ఆస్తి పన్ను వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. జీఐఎస్ సర్వే ద్వారా 14 లక్షల ప్రాపర్టీలను సర్వే చేసినట్లు పేర్కొన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండానే నగర పౌరులు తమ ఆస్తి పన్నును నేరుగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, యాప్ ద్వారా చెల్లించవచ్చని సూచించారు. హైదరాబాద్ నగరంలో రవాణా సదుపాయం మరింత మెరుగుపర్చేందుకు పెండింగ్‌లో ఉన్న ఫ్లైఓవర్లను ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని అన్నారు.



# జపాన్‌లో భూకంపం

**నోడా ప్రాంతంలో భూకంపం**

**రిక్టర్ స్కేలుపై 6 తీవ్రతతో భూకంపం**

**నోడాకు 91 కిలోమీటర్ల దూరంలో, 19.3 కిలోమీటర్ల లోతున భూకంప కేంద్రం**

నూతన సంవత్సరం వేళ జపాన్‌లో భూకంపం సంభవించింది. తూర్పు నోడా నగరంలో రిక్టర్ స్కేలుపై 6 తీవ్రతతో భూమి కంపించింది. నోడాకు తూర్పున 91 కిలోమీటర్ల దూరంలో, 19.3 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అమెరికా జియాలాజికల్ సర్వే వెల్లడించింది. ఈ భూకంపం కారణంగా జరిగిన ఆస్తి నష్టం, ప్రాణ నష్టం గురించిన వివరాలు తెలియాల్సి ఉంది. ఈ నెల 8వ తేదీన జపాన్ తూర్పు తీరంలో 7.5 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం విదితమే. ఆ సమయంలో పలు ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం డిసెంబర్ 12న 6.7 తీవ్రతతో మరోసారి భూమి కంపించింది.

## 2025 ఏడాది విధ్వంసం నుంచి వికాసం వైపు గొప్ప మలుపు

చేశారు. "2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్‌ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు" అని ఆయన అభివరి?ంచారు. ఎన్నో సవాళ్లను అధిగమించి డబుల్ డిజిట్ వృద్ధి సాధించామని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం పునరుద్ధరించామని తెలిపారు. గూగుల్ వంటి భారీ సంస్థల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, క్వాంటం టెక్నాలజీకి పునాదులు వేశామని పేర్కొన్నారు. అదేవిధంగా 'మొంథా' తుఫాను వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థంగా ఎదుర్కొని ప్రజలకు సకాలంలో సహాయం అందించినట్లు గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక నిబద్ధతతో పనిచేసిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారని ప్రశంసించారు. అయితే, వీటన్నింటికన్నా ప్రజలు తమపై ఉంచిన నమ్మకం, సహకారమే ఈ ప్రగతికి అసలైన చోదక శక్తి అని చంద్రబాబు అన్నారు. 2026లో పాలనలో వేగాన్ని పెంచి "హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ" లక్ష్యాన్ని చేరుకోవడంలో మరిన్ని అడుగులు వేస్తామని స్పష్టం చేశారు. ఈ స్ఫూర్తితో నూతన సంవత్సరం అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనసారా కోరుకుంటూ, ప్రజలందరికీ హ్యాపీ న్యూ ఇయర్ చెప్పారు.


## తెలంగాణలో ఇంటర్నెట్ విప్లవం పల్లెల్లోనూ 5జీ 'వైర్‌లెస్' సేవలు!

మధిర నియోజకవర్గంలోని రామకృషా?పురం గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. ఇప్పటికే హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా అమలవుతున్న ఈ సాంకేతికతను ఇప్పుడు పల్లె ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నారు. సంక్రాంతి కానుకగా ఈ ప్రాజెక్టును ప్రారంభించేందుకు ఐటీ శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

**పనిచేసే విధానం ఇలా..**

ఐఐటీ హైదరాబాద్ సహకారంతో 'ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్' విధానంలో ఈ సేవలు అందుతాయి. ఖమ్మం కలెక్టరేట్ పై అమర్చే మెయిన్ యాంటెన్నా నుంచి వైర్‌లెస్ సిగ్నల్స్ గ్రామ కేంద్రానికి చేరుతాయి. అక్కడి నుంచి విద్యుత్ స్తంభాలకు అమర్చిన వైఫై-7 హై సెక్యూరిటీ రూటర్ల ద్వారా గ్రామంలో ఎక్కడ ఉన్నా సరే వైఫై వాడుకోవచ్చు. తుపాన్లు, ప్రకృతి వైపరీత్యాల సమయంలోనూ అంతరాయం కలగని విధంగా దీనిని రూపొందించారు. 2026 నాటికే రాష్ట్రవ్యాప్తంగా వైర్‌లెస్ 5%+% సేవలను పూర్తిస్థాయిలో అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## జానారెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డిని పరామర్శించారు. ఇటీవల మోకాలికి శస్త్రచికిత్స చేయించుకున్న జానారెడ్డి, ప్రస్తుతం హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనకు సంబంధించిన వివరాలను, ఫోటోలను ముఖ్యమంత్రి తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పంచుకున్నారు. సీనియర్ నేత ఆరోగ్యం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1946 జూన్ 20న జన్మించిన జానారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్ నియోజకవర్గం నుంచి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రికార్డు సృష్టించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా, తెలంగాణ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఆయన కీలక బాధ్యతలు నిర్వర్తించారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా నూతన పోలీస్ స్టేషన్లు, సబ్ డివిజన్లు ఏర్పాటు చేయండి

## పటాన్చెరు కేంద్రంగా నూతన ఏసిపి కార్యాలయం ఏర్పాటు చేయండి..

## డిజిపి శివధర్ రెడ్డిని కోరిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..



పటాన్చెరు (వాయిస్ టుడే): ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొంది.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో నూతనంగా చేపడుతున్న పోలీస్ స్టేషన్ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని కోరుతూ రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డిని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉదయం హైదరాబాదులోని డీజీపీ కార్యాలయంలో డిజిపి శివధర్ రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలను డిజిపి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధానంగా.. పటాన్చెరు నియోజకవర్గ కేంద్రంగా పనిచేయాల్సిన ఏసిపి కార్యాలయాన్ని.. ఆర్సీపురం పేరుతో ఆర్ సి పురం కేంద్రంగా ఏర్పాటు చేశారని.. దీని మూలంగా స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయని తెలిపారు.

పటాన్చెరు పట్టణంలో జాతీయ రహదారికి అనుకొని.. ప్రజలందరికీ అనువుగా అధునాతన సౌకర్యాలతో ఇటీవల 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో డీఎస్పీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని.. పనులు సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన భవనంలో పటాన్చెరు పేరుతో ఏసిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని కొల్లూరు పోలీస్ స్టేషన్ ను నార్సింగి ఏసిపి కార్యాలయం పరిధిలోకి చేర్చారని.. రామచంద్రపురం ఏసిపి పరిధిలోని చందానగర్ పోలీస్ స్టేషన్ కి బదులుగా కొల్లూరు పోలీస్ స్టేషన్ ను చేర్చాలని కోరారు. దీని మూలంగా పరిపాలనా పరంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు.

మినీ ఇండియా గా పేరుందిన బొల్లారం పోలీస్ సర్కిల్ కార్యాలయం తో పాటు పోలీస్ స్టేషన్ ను రద్దు చేసి.. బొల్లారం డివిజన్ ను పూర్తిగా అమీన్పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోకి చేర్చారని.. దీని మూలంగా స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల సైతం బొల్లారం పరిధిలో పనిచేస్తున్నాయని డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే బొల్లారం పరిధిలో 17వేల చదరపు అడుగుల సామర్థ్యంతో నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు సైతం కొనసాగుతున్నాయని తెలిపారు. బొల్లారం పరిధిలోని పోలీస్ స్టేషన్ ను యధావిధిగా కొనసాగించాలని కోరారు. పటాన్చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లడం జరిగిందని.. పటాన్చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డీజీపీ శివధర్ రెడ్డి.. త్వరలోనే ఇందుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు తీసుకోవడంతోపాటు.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.




## వైభవంగా కీసర శ్రద్ధ స్ఫూర్తి కళాశాలల నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### ముఖ్య అతిధులుగా పాల్గొన్న కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవ

నాచారం (వాయిస్ టుడే):కీసర మండల కేంద్రంలోని శ్రద్ధ మరియు స్ఫూర్తి కళాశాలల 2026 నూతన సంవత్సర క్యాలెండర్ కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కర్రే గణేష్, ప్రధాన కార్యదర్శి మంచాల సంజీవల చేతుల మీదుగా ఆవిష్కృతమైంది. బుధవారం నాడు శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల చైర్మన్ ఎం.డి మదార్ ఆహ్వానం మేరకు కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో కీసర శ్రద్ధ ఇంటర్, స్ఫూర్తి డిగ్రీ కళాశాలలు ఓ మార్క్ సాధించిందని పేర్కొన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలిక్కితీయడంలో కీసర కళాశాల యాజమాన్యం కీలకపాత్ర పోషిస్తుందని కొనియాడారు కార్యక్రమంలో భాగంగా కళాశాల చైర్మన్ ఎండి మదార్ నూతన అంబేద్కర్ సంఘం కమిటికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భారత మొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను తెలియజేసే ఓ పాఠ్య పుస్తకాన్ని బహుమతిగా అందించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల ప్రాంగణంలో జరుగడంతో విద్యార్థుల కరచరనాలతో ఓ సందడి నెలకొంది. కార్యక్రమంలో రిపోర్టర్ తుడుం బాలకృష్ణ, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.




## గీతంలో రక్తదాన శిబిరం

### ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహణ.. 140 మంది రక్తదానం

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం (31-12-2025న) రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ఎస్ఎస్ అధ్యాపక, విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి, గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 140 మంది విద్యార్థి స్వచ్ఛంద సేవకులు ఈ శిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, రక్తదానం చేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసా పత్రాలను ప్రదానం చేయడంతో పాటు రిఫ్రెష్ మెంట్లను కూడా అందజేసింది. ఇటువంటి నిస్వార్ధ చర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజ హితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వాహకులు విద్యార్థుల దాతృత్వాన్ని ప్రశంసించారు. రక్తదానం నిజంగా ప్రాణదానం వంటిదని, ఇది వ్యక్తులను, సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైన చర్యగా వారు అభివర్ణించారు.

## మరణించిన కార్మిక కుటుంబానికి పది లక్షలు చెక్ అందజేత

### ప్రమాదలు జరిగినప్పుడు కార్మికులను ఆదుకోవడానికి యజమానులు ముందుకు రావాలి...

### ఉత్పత్తి, లాభాలు కాకుండా మానవత దృక్పథం ఉండాలి

### సిఐటియు నేత కే రాజయ్య



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు ప్రాంతంలోనే పార్కర్ పరిశ్రమలో గత రెండు నెలల క్రితము కాంట్రాక్ట్ కార్మికుడు గుండె నొప్పితో మరణించడం జరిగినది. ఆరోజు జరిగిన ఒప్పందం ప్రకారము పరిశ్రమ యజమాన్యం రూ 10 లక్షల ఇవ్వడం జరిగింది. ఈ చెక్కును ఈరోజు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు సిఐటియు జిల్లా కోశాధికారి కే రాజయ్య, పరిశ్రమ HR శివశంకర్, యూనియన్ నాయకులు పోచయ్య రాఘవేంద్ర అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ పరిశ్రమల యజమానులు ప్రమాదాలు జరిగితే కార్మికును ఆదుకోవడం కోసం ముందుకు రావాలని ఆయన కోరారు, పరిశ్రమల యజమానులు ఎప్పుడూ ఉత్పత్తి, లాభల కోసమే కాకుండా కార్మికుల కోసం కూడా ఆలోచించాలని అన్నారు. పార్కర్ పరిశ్రమ ఫ్రైజ్ ముందుకు రావడం సంతోషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ శివశంకర్ యూనియన్ నాయకులు పోచయ్య, రాఘవేంద్ర, చనిపోయిన కార్మిక కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో పోస్ట్ ఆఫీస్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వాన్ని ప్రజల పక్షాన డిమాండ్ చేసిన బిజెపి సంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బలరాం



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : రామచంద్రపురం తన నివాసంలో మాట్లాడుతూ రామచంద్రపురం పట్టణానికి అడుగడుగున అన్యాయం జరుగుతున్న పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు, రామచంద్రపురం లో ఉన్నటువంటి డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయాన్ని కొంతమంది స్వార్థపరుల కోసం GHMC కార్యాలయాన్ని పటాన్చెరు కి తరలించడం బాధాకరం GHMC కార్యాలయన్ని పటాన్చెరుకు తరలించడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు నేటికీ రామచంద్రపురం లో మెయిన్ రోడ్డుకు బస్టాండ్ సమీపంలో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ను తీసుకెళ్లి రామచంద్రపురం బీరంగూడ సాయి కాలనీ బార్డర్లో ఉన్నటువంటి కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ పోస్ట్ ఆఫీస్ కార్యాలయం ఉంది అని కూడా ప్రజలకు తెలియకుండా ఉన్న పరిస్థితి ఏర్పడ్డది. రామచంద్రపురం 111,112, డివిజన్ లు పక్క పక్కన ఉన్నప్పటికీ ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు వెంటనే రామచంద్రపురంలో ఉన్నటువంటి గ్రంథాలయం ప్రాంగణంలో పోస్ట్ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.



## సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్‌లో శిక్షణ

### నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 31: సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులతో పాటు 150కి పైగా సాఫ్ట్ వేర్ కోర్సులకు ఆన్ లైన్ లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కోర్సులకు ఇంటర్ పాస్, ఇంజినీరింగ్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ స్కిల్ అకాడమీ విద్యార్థులు సరికొత్త సాఫ్ట్ వేర్ టెక్నాలజీలలో తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందని అన్నారు.

దరఖాస్తుదారులు ఏఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ లో పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సులతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు. బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, బిజినెస్ అనలిటిక్స్ ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్‌చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్ కోర్సు లతో పాటు 150 కి పైగా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏదైనా కోర్సు ఎంపిక చేసుకోవచ్చు.

కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్ లో శిక్షణ అందించబడుతుంది. తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. పాస్ అయిన విద్యార్థులు ఉచితంగా కేంద్ర ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 10 నెలల వరకు ఉంటుంది. సబ్జెక్ట్‌లో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలు గలవు. ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.inలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాలకు ఫోన్: 9505800050 లో సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు.



## శ్రీరామ దేవాలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

హైదరాబాద్,డిసెంబర్ 31: పవిత్రమైన వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా.. తెలంగాణ బజరంగ్ సేన అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో గౌలిగూడ లోని శ్రీరామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు ఈ సందర్భంగా శ్రీరాముని దివ్య ఆశీస్సుల కోసం ప్రార్థించి, ప్రగాఢ భక్తి శ్రద్ధలతో పూజలు, అర్చనలు చేశారు. తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు శాంతి, సౌభాగ్యం, శ్రేయస్సు కోసం ఆయన ప్రార్థించారు. బలమైన ఆధ్యాత్మిక విశ్వాసాన్ని, భారతదేశ సాంస్కృతిక, మతపరమైన సంప్రదాయాల పట్ల ఆయనకున్న నిబద్ధతను ప్రతిబింబింపచేశారు. రాజు యాదవ్, కిరణ్, దీక్షిత తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

### ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల

హైదరాబాద్,డిసెంబర్ 31: నిజాయితీ, నిబద్ధతతో విధులను నిర్వర్తించాలని ఐపిఎం డైరెక్టర్ డాక్టర్ సి.శివలీల అన్నారు. అప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. నారాయణగూడ లోని ఐపిఎంలో ల్యాబ్ అటెండెంట్గా 33 సంవత్సరాలు పనిచేసి పదవి విరమణ పొందిన కె. సబిత విడ్కోలు సమావేశం టిఎన్జీవోస్ ఐపిఎం యూనిట్ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సి.శివలీల మాట్లాడుతూ విధి నిర్వహణలో చిత్తశుద్ధితో పని చేసిన ఉద్యోగులకు గుర్తింపు దానంతట అదే వస్తుందని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు తమవంతు సమాజసేవలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. సబిత అంకిత భావం గల ఉద్యోగి అని కొనియాడారు. ఈ సమావేశంలో సబితను ఉద్యోగులు, సన్నిహితులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐపిఎం ఆడ్మినిస్ట్రేటివ్ అనిల్కుమార్, డాక్టర్ విజయశాంతి, టీఎన్జీవోస్ ఐపిఎం కార్యదర్శి ప్రదీప్, ప్రశాంత్, శరత్, మౌనిక, పద్మ, రమేష్ బాబు, సాయిలు, సత్యనారాయణ రెడ్డి, హరిప్రియా, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# భారతి నగర్ డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికులతో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### కార్మికులు, సూపర్వైజర్లకు ఘనంగా సంబంధించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి సన్మానం



పటాన్ చెరు (వాయిస్ టుడే ) : భారతి నగర్ డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వి.రవి కిరణ్ రెడ్డి నిర్వహించగా, ముఖ్య అతిథులుగా పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆధర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అతిథులు కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రతి కాలనీ నుంచి ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి శాలువాలతో ఘనంగా సన్మానించారు.అలాగే విధుల పర్యవేక్షణ,పనుల సమన్వయం, సమయపాలన బాధ్యతలు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య సూపర్వైజర్లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆధర్శ్ రెడ్డి పారిశుద్ధ్య కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తే, సూపర్వైజర్లు మొత్తం వ్యవస్థను సమన్వయం చేస్తూ విధులు సక్రమంగా జరిగేలా చూస్తున్నారు. నగర పరిశుభ్రతలో ఇద్దరి పాత్ర కీలకం అని అన్నారు.

కార్పొరేటర్ సింధు ఆధర్శ్ రెడ్డి మాట్లాడుతూ, పారిశుద్ధ్య సిబ్బంది, సూపర్వైజర్ల సేవలకు గౌరవం ఇవ్వడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో సత్యవతి నిర్వహణలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐజీ కాలనీ అధ్యక్షుడు శయాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్,సామ్యూల్ జాన్, మాజీ అధ్యక్షుడు శ్రీ నారాయణ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ సర్కిల్ అధ్యక్షుడు నరసింహా, యూత్ నాయకులు మహేష్, విజయ్, రాజు, పారిశుద్ధ్య సూపర్వైజర్ కేశవ్, పారిశుద్ధ్య సిబ్బంది అనిల్ , జిలానీ, సవిత, తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్ల సేవలను గుర్తించి ఆత్మవిశ్వాసాన్ని పెంచినట్లు నాయకులు తెలిపారు.



## మాజీ మంత్రి హరీశ్‌రావు కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ శాసనసభ ఉప ఫ్లోర్ లీడర్‌గా నియమితులైన మాజీ మంత్రి హరీశ్ రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకె ఇచ్చి శాలువాతో సత్కరించి అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## సర్కార్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం సర్కిల్ పరిధిలో ఎలిగేన్స్ అపార్ట్మెంట్ మెట్కన్ గూడ నందు ఏర్పాటుచేసిన ద సర్కార్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ యువత చెడుదారిని పడకుండా క్రీడలు దోహద పడుతాయని అన్నారు. అనంతరం బాక్స్ క్రికెట్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, కృష్ణ యాదవ్, అంజి ముదిరాజ్, భూపాల్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ ప్రెసిడెంట్ మౌనిష్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రంజిత్ రెడ్డి, బాక్స్ క్రికెట్ నిర్వహకులు ప్రేమ్ సాయి, వినయ్ , కౌశిక్, రాకేష్ రెడ్డి, శ్రీనివాస్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లేఓవర్ నిర్ణయంపై ఈటల రాజేందర్‌కి విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(వాయిస్ టుడే): కూక్కట్ పల్లి,మూసాపేట్ నుండి ఐడిఐ జీడిమెట్ల మీదుగా అల్వాల్ కు మెట్రో లైన్ ప్రతిపాదన బాలానగర్ నుండి గండిమైసమ్మ వరకు,ఫ్లై ఓవర్ నిర్మాణం విషయమై పార్లమెంటు సభ్యుడు, ఈటెల రాజేంద్ర కు విజ్ఞప్తి, భారతదేశంలోని మినీ ఇండియాగా పిలువబడే ఈ నియోజకవర్గం మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం, కత్బుల్లాపూర్, నియోజక వర్గం లక్షలాది కార్మికులతో ఉన్న ఈ పారిశ్రామిక వాడ వందలాది బస్తీలు,సుమారు 6 లక్షల ఓటర్లు 15 మంది, కార్పొరేటర్ తో విస్తరించి ఉన్న ఈ నియోజకవర్గ, కూకట్ పల్లి,మూసాపేట్ నుండి ఐ డి,యే,జీడిమెట్ల నుండి,అల్వాల్ వరకు,మెట్రో రైల్ పోడగించే విధంగా గండిమైసమ్మ నుండి బాలనగర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం కొరకై సంబంధిత అధికారులు రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రధానమంత్రి చర్చించాలని హె,చ్,ఎంటి,కార్మాగారని పునరుద్ధరించుటకై 40 సంవత్సరాల క్రితం మూతపడ్డ ఏపీ టెక్స్టైల్ కార్మ గారం పునర్నిర్మించుటకై స%శీ%బది త అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయగలరని కోరుతున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికుడు సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్,మరియు మదన్ గౌడ్,పెంటయ్య ముదిరాజ్, రామకృష్ణ,స్థానిక నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.




## నైట్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : డిసెంబర్ 31 అంటే చాలా చోట్ల యువత మద్యం, అల్లర్లు వైపు వెళ్లే రోజు, కానీ పటాన్‌చెరు మాత్రం ఈ విషయంలో ప్రత్యేకం. గత 18 సంవత్సరాలుగా నిరంతరంగా యువతను మద్యానికి దూరంగా, క్రీడల వైపు ప్రోత్సహిస్తూ నైట్ క్రికెట్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ను గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి మాద్రి ప ృథ్వీరాజ్ పాల్గొన్నారు. యువత మొత్తం గ్రౌండ్‌లో ఉత్సాహంగా పాల్గొనడం ఈ టోర్నమెంట్ ప్రత్యేకత. ఇలాంటి కార్యక్రమాలు యువతకు సరైన దిశ చూపడమే కాకుండా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేస్తాయి. క్రీడలే లక్ష్యం ఆరోగ్యమే విజయం ఉండాలని తెలియజేశారుద.

# వర్షాకాలంలో వర్షపు నీటి సమస్యలు మరియు రోడ్డు కనెక్టివిటీపై క్షేత్రస్థాయి పరిశీలన

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలో వర్షాకాలంలో డిఫెన్స్ ఏరియా నుంచి వచ్చే వర్షపు నీరు వరదలా ప్రవహించి బ్యాంకు కాలనీ, ఎం.ఎన్. రెడ్డి నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్ (ఫేజ్–1 & 2), దత్తాత్రేయ నగర్, వాజ్‌పేయి నగర్, ద్వారకా నగర్, ప్రసూనా నగర్, శ్రీనివాస్ నగర్ (ఫేజ్–1, 2, 3 & 4), అంబేద్కర్ నగర్ ఫస్ట్ అవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్ (ఫేజ్–1 & 2), వెంకటేశ్వర కాలనీ (ఈస్ట్ & వెస్ట్), రాఘవేంద్ర కాలనీ, శివారెడ్డి నగర్, సాయి నగర్, వివేకానంద నగర్ మరియు న్యూ మాణిక్య నగర్ ప్రాంతాల్లోకి చేరి ఇళ్లలోకి కూడా నీరు ప్రవేశించడంతో ప్రజలు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక కాలనీ వాసులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి తెలియజేయగా, ఈ విషయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఈటల రాజేందర్ కాలనీ ప్రజలతో కలిసి వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, తక్షణ చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని, అలాగే శాశ్వత నివారణ చర్యలు కూడా అమలు చేసి త్వరలోనే సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.

అదేవిధంగా 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో బాల రెడ్డి నగర్, శ్రీరామ్ నగర్ రోడ్ నుంచి డైరీ ఫామ్ రోడ్ వరకు రోడ్డు కనెక్టివిటీ అవసరమని 131 డివిజన్ అధ్యక్షులు కట్టా కుమార్ మరియు కాలనీ వాసులు తెలియజేయగా, డిఫెన్స్ ఏరియాలో గతంలో తెరిచి ఉండి ప్రస్తుతం మూసివేసిన కనెక్టింగ్ రోడ్డును ఈటల రాజేందర్ పరిశీలించారు. ఆ రోడ్డును తిరిగి తెరిస్తే సమస్య త్వరగా పరిష్కారమై, వర్షాకాలంలో కూడా అనేక కాలనీల ప్రజలకు మరియు స్థానికులకు సులభమైన, సురక్షిత రాకపోకలు అందుబాటులోకి వస్తాయని కాలనీ వాసులు వివరించారు. అలాగే, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సుచిత్ర రైల్వే స్టేషన్‌ను కూడా సందర్శించి పరిశీలించారు. ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు మెరుగుపరచాల్సిన అంశాలపై అక్కడి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు



ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కట్ట కుమార్,డివిజన్ కి సంబంధించిన కాలనీల అధ్యక్షులు సుధాకర్ గౌడ్,గోపిక్రిష్ణ చారీ,నర్సింహా రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వేణు గోపాల్,శంకర్,సంపత్ గౌడ్, నారాయణ, సతీష్ చక్రవర్తి, మహేష్, సతీష్,శంకర్, ఉమాపతి,పెంటయ్య,సుధాకర్ రెడ్డి, ఎశ్వంత్, రాంచందర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మాణిక్ రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,నల్లనాగుల కృష్ణ,పెద్దింటి సాయిలు, నందు గౌడ్,శ్రవణ్ బోస్, శ్రీకాంత్, మహేష్, శ్రవణ్, శ్యామ్,శివ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జడ్సీని కలిసిన కాంగ్రెస్ కార్పొరేటర్లు

### నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలను జడ్సీ దృష్టికి తెచ్చిన కార్పొరేటర్లు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– జీహెచ్ఎంసీ ఉప్పల్ జోనల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన రాధిక గుప్తాను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్పొరేటర్లు మ ర్యాద పూర్వకంగా కలి శారు. బుధవారం ఉప్పల్ జోనల్ కార్యాల యంలో జడ్సీ రాధిక గుప్తాను ఉప్పల్, చర్లపల్లి, కాప్రా కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, బొంతు శ్రీదేవి ,స్వరరాజు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం గురించి వివరించడమే కాకుండా ఇక్కడ ఉన్న ప్రధాన సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి జడ్సీ దృష్టికి తెచ్చారు.అన్ని రకాల సమస్యలను అభివ ృద్ధి పనులను చేపడుతూ అందరం సమన్వయంతో పని చేస్తూ పరిష్కరించుకుందామని జడ్సీ హామీ ఇచ్చారు.

## యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



### యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా కలెక్టర్..హనుమంతరావు

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో… (వాయిస్ టుడే ప్రతినిధి):– ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందంతో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, క ృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునుందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు.తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలు, శాలువాలు తేవొద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు.

## తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుందర్ కల్లూరి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– జర్నలిస్టుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ముందుంటానని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గా సుందర్ కల్లూరి అల్టిమేటం జారీ చేశారు.ఈనేపథ్యంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత పిఆర్వోగా రెండు ప్రభుత్వాలలో పనిచేసిన అనుభవం ఉన్నటువంటి సుందర్ కల్లూరిని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా అధ్యక్షుడు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు నియమించడం జరిగింది. ఈ సందరరేగా సుందర్ కల్లూరి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికై ఆవిరవించినటువంటి తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘనికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా నియమించినటువంటి గౌరవ అధ్యక్షులు ఆనం చిన్ని వెంకటేశ్వరరావు కి మరియు తోటి కార్యవర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. జర్నలిస్టుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో ముందుంటానని అలాగే జర్నలిస్టుల సంక్షేమానికై అహర్నిశలు కష్టపడతానని, తనకు అప్పగించినటువంటి బాధ్యతకు న్యాయం చేస్తానని తెలియజేశారు.

## నూతన సంవత్సరాన్ని సంతోషంగా జరుపుకోవాలి.. ప్రభుత్వ నిబంధనలు పాటించండి..మద్య పాణానికి దూరంగా ఉండండి

### తిమ్మాపూర్ నూతన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి



### యువతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన తిమ్మాపూర్ నూతన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో… వాయిస్ టుడే ప్రతినిధి):– భువనగిరి మండలం తిమ్మాపురం గ్రామ ప్రజలకు భువనగిరి పట్టణ ప్రజలకు బి ఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు యువకులు బహిరంగ ప్రదేశాలలో మధ్యపానం చేయకూడదని అన్నారు. అదే విధంగా మధ్యం తాగి రోడ్లపైకి వచ్చి ఆక్సిడెంట్ లకు గురి కావొద్దని, జరగరానిది ఏదైనా జరిగితే తల్లి దండ్రులకు తీరని శ్లోకం మిగులు తుందని యువత కు వెంకట్ రెడ్డి సూచించారు. అర్థ రాత్రి వరకు డీజే నిర్వహించి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని, ప్రతి యువకుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని ఆయన అన్నారు. అలాగే ప్రశాంతంగా గా తమ ఇంటి వద్ద నూతన సంవత్సర వేడుకలునిర్వహించుకోవాలని భువనగిరి మండలం తిమ్మాపూర్ గ్రామం నూతన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి యువతకు సూచించారు.

# శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం 2026 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కే.పి. వివేకానంద

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 31( వాయిస్ టుడే): శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే.పి. వివేకానంద బుధవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రూపొందిస్తున్న క్యాలెండర్‌లను ఆవిష్కరిస్తూ రావడం ఆనందంగా ఉందన్నారు. క్యాలెండర్‌లో తిథి, వారము, నక్షత్రాలతో పాటు సామాన్యులకు ఉపయోగపడే నిత్యక ృత్యాలకు సంబంధించిన అనేక అంశాలను పొందుపరచడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. బ్రాహ్మణులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని, ముఖ్యంగా వారి కార్యక్రమాల కోసం అవసరమైన స్థల కేటాయింపునకు తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందరరేగా శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి క ృష?మోహన్ మాట్లాడుతూ, సంస్థ ఆరంభం నుంచే అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతూ వస్తోందని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్త ృత సమాచారం కలిగిన క్యాలెండర్‌లను ముద్రించి ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. టిబిఎస్పీ ద్వారా విదేశీ విద్య, స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం పొందేందుకు హామీ పత్రాలు తీసుకున్నప్పటికీ ఇప్పటివరకు లబ్ధి పొందని వారి సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వివేకానందను వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు సర్వేపల్లి రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు గడ్డం రాంబాబు, ప్రధాన కార్యదర్శి నిట్టల సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శులు హరి రాఘవేంద్ర శర్మ, సింహాచలం శ్రీధరాచార్యులులిలి, ప్రచార కార్యదర్శి జగదీష్, కార్యవర్గ సభ్యులు కనుపర్తి సాయిరాం, సాయి భరత్, రమేష్ కులకరి?, చింతపట్ల వెంకటరమణాచార్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు బండి సాయి సుందరి, సునీత, సభ్యులు ప ృత్యుంజయ శర్మ, శంకర్ శాస్త్రి, గడ్డం గోవర్ధన్, అంజలి దివాకర్, మానస సిద్ధేశ్వర్ రావు, వెంకట శేషాచార్యులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ సమావేశాలలో బస్వాపురం ప్రాజెక్టు పూర్తికి రూ. 500 కోట్లు కేటాయించాలి

**నిర్వాసితులకు పూర్తి స్థాయి నష్టపరిహారం చెల్లించాలి**

**ప్రాజెక్టు పూర్తి చేసి మూసీ నీళ్లకు బదులుగా గోదావరి జలాలు అందించాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో( వాయిస్ టుడే ప్రతినిధి ):- అసెంబ్లీ సమావేశాల్లో బస్వాపురం ప్రాజెక్టు 500 కోట్ల రూపాయలు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, ముంపుకు గురైన గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూసీ మురికి నీళ్లతో బాధపడుతున్న ఈ ప్రాంత రైతాంగానికి ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలు అందించాలని సూచించారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని 10 మండలాలకు సాగు, త్రాగు నీటికి కీలకంగా ఉపయోగపడే బస్వాపురం ప్రాజెక్టు 90 శాతం పైగా నిర్మాణం పూర్తయిన నేటికి ముంపు గ్రామాలకు, నిర్వాసితులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వము 90 శాతం ప్రాజెక్టును పూర్తి చేసిన ఈ ప్రభుత్వము మిగిలిన 10 శాతానికి డబ్బులు కేటాయించక పోవడం చాలా దారణమని అన్నారు . అధికారం చేపట్టిన వెంటనే ప్రాజెక్టును చేస్తామని చెప్పిన స్థానిక శాసనసభ్యులు, ముఖ్యమంత్రి హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని అన్నారు. ముంపు గ్రామాలైన లప్పనాయక్ తండ, చౌక్ల తండాకు కేటాయించిన పాట్లను (ఇంటి స్థలాలను) ఆలేరు శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. బస్వాపురం ప్రాజెక్టు పూర్తయితే జిల్లాలోని 10 మండలాల్లో వేలాది ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని, మూసీ విష జలాలతో రైతాంగాన్నికి విముక్తి కలుగుతుందని, వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి కోసం తక్షణం స్పందించాలని లేకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాటాలు నిర్వహించి నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని నర్సింహ హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, అన్నంపట్ల క ృష? , కొండ అశోక్ , కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య , పాండాల మైసయ్య , మోటె ఎల్లయ్య , కొండపురం యాదగిరి , కళ్లెం లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.



## సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ రావు బౌతిక కాయానికి నివాళులు

**టీడబ్ల్యూజేఎఫ్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

**లక్ష్మణ రావు మరణం జర్నలిజానికి తీరని లోటు ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి):- అనారోగ్యంతో మరణించిన సీనియర్ జర్నలిస్టు టీకే లక్ష్మణ రావు బౌతిక కాయానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు నివాళులర్పించారు. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య బుధవారం మధ్యాహ్నం గోపన్నపల్లిలోని జర్నలిస్టు కాలనీలో గల ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మణ రావు బౌతిక కాయంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు. ఆయనతో పాటు ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, రాష్ట్ర నాయకులు కె.పాండురంగారావు లు కూడా లక్ష్మణ రావు బౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందరరేగా శోకసంద్రంలో ఉన్న లక్ష్మణ రావు సతీమణి లక్ష్మీప్రసన్న,కుమారుడు శరత్ చంద్ర లను ఓదార్చారు.

సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్,రాష్ట్ర బీసీ కమీషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, సహ జర్నలిస్టులు రమణ్ రావు, మహారధి దయానంద్,యాజులు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. సాయంత్రం ఫిలిం నగర్ లోని మహాప్రస్థానంలో లక్ష్మణ రావు అంత్యక్రియలు జరిగాయి.

**లక్ష్మణరావు సేవలు మరువలేనివి: మామిడి సోమయ్య**

సీనియర్ పాత్రికేయులు టీకే లక్ష్మణ రావు అత్యంత సౌమ్యుడని, పత్రికారంగంలో ఆయన సేవలు మరువలేనివని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య కొనియాడారు. దాదాపు నలభై ఏళ్లకు పైగా జర్నలిజం వ ృత్తిలో పలు ప్రముఖ పత్రికల్లో పని చేసిన లక్ష్మణ రావు ఎంతోమంది జర్నలిస్టులకు చేయూతనిచ్చారని, అనేక మందికి అక్షరాలు నేర్పించి ఉత్తమ జర్నలిస్టులుగా తీర్చిదిద్దారని అన్నారు. ఉదయం, వార్త, సాక్షి దినపత్రికల్లో ఉన్నత పదవుల్లో పనిచేసిన ఆయన ఎంతో మంది జర్నలిస్టులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టుల పక్షాన నిలిచి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనకు తోడ్పడ్డారని ఆయన గుర్తు చేశారు. లక్ష్మణ రావు మరణం పత్రికా రంగానికి, జర్నలిజం వ ృత్తికి తీరని లోటని పేర్కొంటూ నివాళులర్పించారు.

## నాచారం వెంకటేశ్వర స్వామి దర్శనంలో ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



నాచారం (వాయిస్ టుడే):వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నాచారం HMT NAGAR శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామీవారి దివ్య ఆశీస్సులు పొందుకున్న ఉప్పల్ మాజీ శాసనసభ్యులు శ్రీ %చీయూ% ప్రభాకర్ .ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు నేనావత్ రవి నాయక్ , మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి,అభిషేక్ గౌడ్, రాగిరి మోహన్ రెడ్డి,రాజిరెడ్డి,నవీన్ కుమార్, పాదం వెంకటేష్,డివిజన్ ఉపాధ్యక్షుడు నేనావత్ వెంకట్ నాయక్,చిల్లా అశోక్,కందారి వెంకటేష్,వెంకటేశ్వర్లు, క ృష? గౌడ్,క్రాంతి కుమార్, మంజులవాణి,వరలక్ష్మి మరియు ఇతర నాయకులు.



## ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తకు శుభాకాంక్షలు తెలిపిన నాచారం బిజెపి నాయకులు

**జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్**

నాచారం (వాయిస్ టుడే):%+ఎవీజ% వార్డుల విభజన అనంతరం జోన్ గా ఏర్పడిన ఉప్పల్ జోన్ కు జోనల్ కమీషనర్ గా నియమితులైన రాధికా గుప్తా %ఞూ% ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది.అదేవిదంగా కొత్తసర్కిల్ గా ఏర్పడిన నాచారం సర్కిల్ కార్యాలయాన్ని నాచారంలో ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందచేసిన మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చంద్రమౌళి, రాజిరెడ్డి,డివిజన్ ఉపాధ్యక్షుడు నేనావత్ వెంకట్ నాయక్, కందారి వెంకటేష్, సురేందర్,బాలరాజ్, చంద్రయ్య, క్రాంతి కుమార్, మంజులవాణి, పార్వతి తదితరులు నాయకులు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్,నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



సికింద్రాబాద్ (వాయిస్ టుడే):యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, పార్ట్ టైం టీచర్స్, నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఓయూ ఉద్యోగ జేఏసీ డిమాండ్ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ముందు తమకు న్యాయం చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా జేఏసీ నాయకులు పరుశురాం, విజేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్,నాన్ టీచింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో యూనివర్సిటీ ఉద్యోగుల విషయంలో ఒక స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. డిసెంబర్ 10న ఓయూ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి వేయి కోట్ల ప్రకటించిన నేపథ్యంలో నాణ్యమైన విద్య కోసం ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించే దిశగా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో యూనివర్సిటీలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రతిపక్షాలు చర్చ చేపట్టి ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ బోధన మరియు బోధనేతర ఉద్యోగుల జేఏసీ. సభ్యులు డాక్టర్ పరశురాం, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, ఎస్ఎల్ పద్మ, ప్రదీప్, డాక్టర్ ఆర్. రవికుమార్, డాక్టర్ ఓ క ృష?య్య, డాక్టర్ మోహన్, డాక్టర్ అశోక్ డాక్టర్ విషు? భూపతి, డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## దివంగత ఆకుల ఐలమ్మకు ఎంపీ వద్దిరాజు ఘన నివాళులు

ప్రముఖ రియల్ ఏస్టేట్ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య మాత ృమూర్తి ఐలమ్మ (102) మ ృతదేహాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. రాజయ్య స్వగ్రామం సిద్ధిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదీపూర్ లోని స్వగ ృహంలో బుధవారం మధ్యాహ్నం ఐలమ్మ మ ృతి చెందగా,రాత్రి ఆమె పార్థివదేహాన్ని ఎంపీ రవిచంద్ర సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఎంపీ రవిచంద్ర తన సమీప బంధువైన రాజయ్య,ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.దివంగత ఐలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.



## ఎంపీ వద్దిరాజు లోకసభ మాజీ సభ్యురాలు మాలోతు కవితకు శుభాకాంక్షలు

మహబూబాబాద్ మాజీ ఎంపీ మాలోతు కవిత పుట్టినరోజు సందరరేగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాలువాతో సత్కరించి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు,లోకసభ మాజీ సభ్యురాలు కవిత తన జన్మదినం సందరరేగా బుధవారం ఎంపీ రవిచంద్రను కలిశారు.ఈ సందరరేగా ఎంపీ వద్దిరాజు ఆమెను శాలువాతో సత్కరించి తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.



## ఘనంగా శ్రీ చైతన్య స్కూల్స్ జోనల్ స్పోర్ట్స్ మీట్

నాచారం (వాయిస్ టుడే):విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల సంస్థ డైరెక్టర్స్ పేర్కొన్నారు. శ్రీ చైతన్య విద్యా సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం శ్రీ చైతన్య నారాయణగూడ జోన్ ఆధ్వర్యంలో నాచారం లో జోనల్ స్పోర్ట్స్ మీట్-2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా చెస్ ప్లేయర్ జే.సుబ్రహ్మణ్యం హాజరై క్రీడా ప్రాధాన్యతను తెలుపుతూ, విద్యార్థుల్లో స్పూర్తి ని కలిగించారు. ఈ పోటీలలో బర్కత్ పుర,



హబ్సిగూడ, మేడిపల్లి, నల్లకుంట, నాచారం, తార్నాక హిమాయత్ నగర్ శాఖల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలైన క్రీడాకారులకు నారాయణగూడ జోన్ ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ, ఆర్. ఐ. వెంకట్, అఖిల భారత శారీరక విద్యా విభాగం రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ లు హాజరై బహుమతులను, సర్టిఫికెట్లను అందజేసి విద్యార్థుల్లో సూార్తేని నింపారు. ఈ కార్యక్రమంలో నారాయణగూడ జోనల్ కోఆర్డినేటర్స్, ప్రధానోపాధ్యాయులు, జోనల్ పిఈటిలు, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం 1 జనవరి 2026

## జిల్లా పరిధిలో చైనా మంజా పూర్తిగా నిషేధం: జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజ విక్రయించినా,వినియోగించినా చట్టరీత్యా చర్యలు తప్పవు**



రాజన్న సిరిసిల్ల జిల్లా(వాయిస్ టుడే) డిసెంబర్ 31: రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధి లో ప్రభుత్వం నిషేధించిన చైనా మంజా (నైలాన్ / సింథటిక్ దారాలు) విక్రయం,వినియోగం పూర్తి గా నిషేధించ బడిందని జిల్లా ఎస్పీ తెలిపారు నిషేధాన్ని ఉల్లంఘిస్తూ చైనా మంజా ను విక్రయించినా, వినియోగించినా సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణం లో యువత గాలి పటాల ను ఎగరవేయడానికి సిద్ధమవు తున్న వేళ,కొందరు వ్యాపారులు నిబంధ నలకు విరుద్ధంగా చైనా మంజా ను విక్ర యాల పై ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని,నైలాన్, సింథటిక్ దారాలతో తయారైన ఈ చైనా మంజా మనుషులకు, వాహనదారులకు తీవ్ర ప్రమాదం కలిగించడంతో పాటు ఎగిరే పక్షులకు ప్రాణాంతకంగా మారుతు న్నదని, అలాగే పర్యావరణానికి కూడా తీవ్రమైన నష్టం కలిగిస్తున్నదని పేర్కొన్నారు.ఈ ప్రమాదాలను ద ృష్టిలో ఉంచుకుని జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మంజా విక్రయాలు, వినియోగంపై ప్రత్యేక ద ృష్టి సారించామని తెలిపారు. జిల్లాలో చైనా మంజా విక్రయాలు జరగకుండా చర్యలు తీసుకొని ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతు దన్నారు.ప్రజలు కూడా బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ,చైనా మంజా వినియోగాన్ని పూర్తిగా నివారించి, ఎవరికీ హాని కలగని సాధారణ కాటన్ దారంతో గాలిపటాలను ఎగుర వేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అలాగే ఎవరైనా చైనా మంజాను విక్రయిస్తున్నా, వినియోగిస్తున్నా డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన కోరారు.



## పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు నమోదు చేయాలి

**ఎరువుల పంపిణీ లో ఇబ్బందులు లేకుండా చూడాలి.**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**

**పెద్దూర్ పీఏసీఎస్, సిరిసిల్ల లోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్‌లో తనిఖీ**

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ డిసెంబర్ 31: రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఎరువులు కొనుగోలు చేస్తున్న రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫెర్టిలైజర్ షాప్, పెద్దూర్ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో బుధవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆయా షాపుల్లో ప్రస్తుతం రిజిస్టర్, స్టాక్ ఎరువుల నిలువలను పరిశీలించారు. ఇప్పటి వరకు ఎన్ని బస్తాల ఎరువులు విక్రయించారో ఆరా తీశారు. ఇప్పటిదాకా విక్రయించిన ఎరువుల, రైతుల పట్టాదారు పాస్ పుస్తకం వివరాలు తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫెర్టిలైజర్ షాప్ లు ఉదయమే తెరవాలని, సాగుకు అనుగుణంగా ఎరువుల పంపిణీలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరిశీలన లో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బొకేలు, శాలువాల బదులు విద్యార్థులకు ఉపయోగపడే సామగ్రి అందించాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 31బీ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న నూతన సంవత్సరం జిల్లా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, శాంతి, సమ ృద్ధి తీసుకురావాలని, జిల్లాలో అభివ ృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేయడానికి తనను కలెక్టర్ కార్యాలయానికి కలిసేందుకు వచ్చే అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు బొకేలు, పుష్పగుచ్ఛాలు, శాలువాలు తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా బొకేలు, శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమేనని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, తదితర అవసరమైన సామగ్రిని అందించాలని ఆయన సూచించారు. ఈ విధంగా అందించే సామగ్రి పేద విద్యార్థుల చదువుకు ఎంతగానో ఉపయోగపడుతుందని,సేకరించిన విద్యా సామగ్రిని త్వరలో అర్హులైన విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ



2025 సంవత్సరానికి ముగింపు పలుకుతూ 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ జిల్లా ప్రజానీకానికి సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న కాలంలో ప్రజలు ఐక్యమత్యంతో కుల, మతాలకు అతీతంగా అన్నదమ్ముల వలె మెలగాలని, ప్రజలపై పడుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని మనసూర్తిగా కోరుకుంటున్నాను. యువత ఎటువంటి చెడు మార్గాల వైపు వెళ్లకుండా, వ్యసనాలకు లోనూ కాకుండా తమ శ్రమను నమ్ముకొని జీవించాలని, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా యువత ఉద్యమించాలని, పాలక ప్రభుత్వాలపైన తమ నిరసన వ్యక్తం చేసి హక్కులు సాధించుకోవాలని కోరారు . ఎటువంటి నిరుత్సాహ, నిరాశలకు గురికాకుండా తమ జీవితాలను మలసు కోవాలని నేటి యువతరాన్ని కోరుతున్నాను. మహిళా సంక్షేమం, రైతు, కార్మిక పేద, మధ్యతరగతి ప్రజలు రోజువారి తమకు ఎదురవుతున్న సవాళ్లను, ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ మనోధైర్యంతో ముందుకు పోతూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# భువనగిరి పార్లమెంట్ పరిధిలో విజయం సాధించిన 968 సర్పంచులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి పార్లమెంట్ స్థానాల్లోని ఏడు నియోజకవర్గాలలో 968 గ్రామాలలో..గ్రామ పంచాయితీ ప్రధమ పోరులుగా విజయం సాధించినందులకు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,ప్రతి ఒక్క గ్రామ సర్పంచ్ కు స్వీట్ బాక్స్ తో పాటు చిరు కానుకగా తన లెటర్ ప్యాడ్ పై తన సంతకంతో శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరంలోకి నేడు అడుగిడుతున్న శుభ సందరానే తన పార్లమెంటు ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. గత సంవత్సరం లాగానే.. ఈ సంవత్సరము కూడా బాగా వర్షాలు కురిసి,పసిడి పంటలతో అత్యధికంగా పంటలు బాగా పండి, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి డైనమిక్ రేవంత్ రెడ్డి హాయంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివ ృద్ధి వైపు పయనిస్తూ.. తెలంగాణ రాష్ట్రం పసిడి పంటలతో తులతూగాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివ ృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి గ్రామపంచాయతీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సీట్లను సాధించడం సంతోషకరమన్నారు. అదే క్రమంలో రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ కౌన్సిల్,నగర కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా అభివ



ృద్ధి తమ ధ్యేయంగా..ప్రజా సంక్షేమమే తమ లక్ష్యంగా పెట్టుకుని,మహిళలకు పెద్దపీట వేసిందని,రాష్ట్రంలో మహిళందరికి ఉచిత బస్సు ప్రయాణం,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. రేషన్ కార్డు ప్రతి పేదవారికి అవసరమని,పదేండ్లలో బీఆర్ఎస్ పార్టీ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాకనే, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన



వాగ్దానాలను అంచలవారిగా అందజేసిన ఘనత ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకంలో మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు,వ ృద్ధాప్య పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, రైతు బంధు పథకం లాంటివి అమలు చేసిందన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆత్మ గౌరవం పెంచే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెద్దపీట వేస్తున్నామని, అలాగే మహిళలందరినీ కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివ ృద్ధి దిశగా ముందుకు సాగుతోందని,ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతున్న అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ.. జరగనున్న జడ్పిటిసి,ఎంపిటిసి, మున్సిపల్ కౌన్సిల్, నగర కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి మరోసారి డంకా మోగించి.. నూటికి నూరు శాతం కాంగ్రెస్ అభ్యర్థులను విజయపథంలో నడిపించాలని.. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలను నామరూపాలు లేకుండా చేయాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# గన్నవరం ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సిఐ బివి.శివప్రసాద్



కృషా జిల్లా-గన్నవరం : కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల సమక్షంలో నూతన సంవత్సరానికి ప్రశాంత వాతావరణంలో స్వాగతం పలుకుదామని సిఐ బివి శివప్రసాద్ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో శ ృతిమించి ప్రవర్తిస్తే చర్యలు తప్పవన్నారు. కృషాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఉతర్వులు మరియు గన్నవరం డి ఎస్ పి శ్రీ సిహెచ్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి శివ ప్రసాద్ ప్రజలకు నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా కొన్ని సూచనలు తెలియచేశారు. ప్రజలు తప్పక నిబంధనలు పాటించాలని శివప్రసాద్ అన్నారు. నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సూచనలు తెలియజేశారు. బహిరంగ ప్రదేశాలలో కేకులు కట్ చేయడం, అశ్లీల న ృత్యాలు చేయడం, బహిరంగంగా పార్టీలు నిర్వహించడం, అనుచితమైన లేదా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బహిరంగ ప్రదేశాల్లో గుమిగూడటం, పెద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు/డీజేలు వాడరాదు. హాస్పిటల్స్, వ ృద్ధాశ్రయాలు వంటి సున్నితమైన ప్రాంతాల్లో అధిక శబ్దంతో ప్రజా శాంతి భంగం చేయకుండా ఉండాలన్నారు. వేడుకల పేరుతో బాణాసంచా కాల్చడం ప్రదర్శించడం చేస్తే చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ తీసి ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రేసింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటి కార్యకలాపాలు చేస్తే ఉపేక్షించేది లేదని శివప్రసాద్ హెచ్చరించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వారిపై, వారికి వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రుల పైన, వాహనా యజమానుల పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన సంవత్సరం సంబరాల సందర్భంలో డ్రంక్ %డ% డ్రైవ్ తనిఖీలు చేపట్టబడతాయని, అధిక మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని తెలియజేశారు. డిసెంబర్ 31వ తేదీ సాయంత్రం నుండి మండలం మొత్తంలో పోలీసు పికెట్స్, గస్తీ బ ృందాలను ఏర్పాటు చేస్తున్నామరు..అన్ని ముఖ్య కూడళ్ళలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రోడ్డు ప్రమాదాలు లేదా అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడం జరుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకలను మండలంలో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరుతో నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం తప్పదని, మండల ప్రజలందరూ స్థానిక పోలీసులకు సహకరించి, నూతన సంవత్సర వేడుకలను బాధ్యతాయుతంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ముఖ్యంగా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు శివప్రసాద్ తెలిపారు.

# ఐటీఐ, ఏఐటీఐల అభివృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుంది

**:-లేబర్, ఎంప్లాయిమెంట్,ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్,మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట్ స్వామి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి):- ఐటీఐ, ఏ ఐటీఐ ల అభివ ృద్ధి ప్రజాపాలన ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని లేబర్, ఎంప్లాయిమెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్, మైనింగ్ శాఖ మాత్యులు గడ్డం వివేక్ వెంకట్ స్వామి అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో ఐటిఐ, ఏఐటిఐ భవన నిర్మాణ శంకుస్థాపనను ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ...ప్రజాపాలన ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రజా ప్రభుత్వం ద్వారా 6 గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేద వారు కడుపునిండా తినాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థులు జ్ఞాపకశక్తి పెంచుకొని మంచిగా చదువుకోవాలని పాఠశాలల్లో, హాస్టల్స్ లో సన్న బియ్యం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకునేందుకు ఎంగ్ ఇండియా స్కూల్స్ స్థాపించడం జరిగిందన్నారు. విద్యారంగంలో ఎక్కడ కూడా లోటుపాటు జరగకుండా ప్రభుత్వం అనేక విధాలుగా అభివ ృద్ధి చేస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ రైజింగ్ లో బాగంగా పెట్టుబడుల దారుల ద్వారా నిరుద్యోగ యువతకు కంపెనీలు, ఫ్యాక్టరీలు,తదితర సంస్థల ద్వారా ఉద్యోగ అవకాశాలు కలగనున్నాయని ఆయన అన్నారు. కంపెనీ లో పని చేసేందుకు అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుతం ఉన్న 65 ఐటీఐ లు అభివ ృద్ధి చేసుకొని, మరికొన్ని కొత్తగా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకొని మొత్తం 115 ఐటిఐ, ఏఐటిఐ సెంటర్లును స్థాపించుకొని అభివ ృద్ధి చేయనున్నట్లు మంత్రి తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ ద్వారా కొత్తగా ఏర్పడుతున్న వివిధ రకాల డెవలప్మెంట్ స్కిల్స్ విద్యార్థులకు అవగాహన ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో విద్యార్థులకు విద్యను మంచిగా బోధించేందుకు ట్రైనర్లను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ట్రైనింగ్ తీసుకునే పేద విద్యార్థులకు నెలకు 2 వేల రూపాయలు సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు పొందాలని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు,మార్కెట్ కమిటీ చైర్మన్, నూతన సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో కూర్చోవడానికి కూడా కెసిఆర్ నామోషీగా ఫీల్ అవుతున్నారు

## చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం



కరీంనగర్,డిసెంబర్ 31(వాయిస్ టుడే): పదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ అసెంబ్లీలో పది నిమిషాలు కూర్చోడానికి నామోసిగా ఇబ్బంది పడుతున్నారని డీసీసీ అధ్యక్షుడు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ఎద్దేవా చేశారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ తో కలిసి డిసిసి కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ మేము ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన ఆరోగ్య అంటీలను 80% వరకు అమలు చేస్తున్నాం.మహిళలందరికీ ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు తోపాటు దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగింది.గతంలో 500 రైతు భరోసా ఇస్తే 1000 రూపాయలు అదనంగా చేసి రైతు భరోసా ఇచ్చి రైతు లకు అండగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ ఉద్యమంలో భాగంగా నీళ్లు నిధులు నియామకాలలో అన్యాయం జరుగుతుందని చెప్పిన కేసీఆర్ వారి పాలనలో వీటి అమలు విషయం విస్మరించినప్పటికీ మేము అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే 60 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి నిరుద్యోగులను ఆదుకుంది మా కాంగ్రెస్ ప్రభుత్వం.పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో పేదవాడికి ఒక రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదు,మా ప్రభుత్వం ఏర్పడి అర్హులైన ప్రతి పేదవాడికి రేషన్ కార్డు అందజేయడంతో పాటు ధనవంతులు శ్రీమంతులు తినే సన్నబియ్యాన్ని అందజేసి ప్రతి పేదవాడి కడుపు నింపుతున్నాం.ఈ బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ గ్రామంలో కూడా ఏ పేదవాడికి ఒక ఇల్లు కట్టించింది లేదు, ఇచ్చిన హామీ మేరకు మొదటి సంవత్సరంలోనే ప్రతి నియోజకవర్గంలో దాదాపు 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయడం జరిగింది ఇందులో 80 శాతానికి పైగా నిర్మాణం పూర్తయి గ ృహప్రవేశాలు కూడా చేసుకున్నారు. ఇది మా చరిత్ర, ఇదంతా మేము చేసిన అభివ ృద్ధి సంక్షేమానికి నిదర్శనం. కెసిఆర్ ప్రభుత్వంలో వారి కుటుంబంలో ఇద్దరు మంత్రులు ఒక రాజ్యసభ సభ్యుడు ఒక ఎమ్మెల్సీ ఉన్నప్పటికీ అధికారం కోల్పోయిన నాటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్కరోజు ప్రజా సమస్యల గురించి మాట్లాడింది లేదు, అసెంబ్లీలో కూర్చోవడానికి కూడా నామోషీగా ఫీల్ అవుతున్నారు. సుదీర్ఘమైన రాజకీయ అనుభవం, పరిపాలన అనుభవమున్న కేసీఆర్ మాకు సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రభుత్వంలో ఏమైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దాలని మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ ను కోరినప్పటికీ మొన్నటి అసెంబ్లీ సమావేశాలకు హాజరైన కేసీఆర్ ప్రజా సమస్యల గురించి రాష్ట్రం గురించి మాట్లాడుతారని ప్రజలందరూ వేచి చూస్తుంటే కేవలం రెండు నిమిషాలు హాజరు వేసుకొని వెళ్లిపోయారు, ఇంతటి దౌరాగ్యపు మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత ఈ దేశంలో ఎక్కడ ఉండరు.ముఖ్యంగా మా చొప్పదండి నియోజకవర్గం లో గత పది సంవత్సరాలలో పాలనను పూర్తిగా గాలికి వదిలేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించినారు, నారాయణపూర్ ట్యాంక్ కు సంబంధించి 43 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉండగా 10 సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా పెండింగ్ బిల్లులు విడుదల చేయలేదు.ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు దేవాలయానికి ముఖ్యమంత్రి హోదాలో రెండుసార్లు వచ్చిన కేసీఆర్ గురించి,నాయకుడు వచ్చాడు గాని నయా పైసా రాలేదు అని మా ప్రజలు నవ్వుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కొండగట్టు అంజన్న మీ ఆరాధ్య దైవమని ఈ దేవాలయానికి మీరు కొంత సహాయం చేయాలని కోరడంతో పాటు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ కు నేను లేఖలు రాయడం,దానికి అనుగుణంగా ప్రయత్నాలు చేయడం ద్వారా కొంత ఆలస్యమైనప్పటికీ పవన్ కళ్యాణ్ స్పందించి దాదాపు 36 కోట్ల రూపాయలు కొండగట్టు ఆలయానికి కేటాయించినారు,100 గదుల వసతి గ ృహంతో పాటు మాల విరమణ మండపం కట్టిస్తామని హామీ ఇచ్చినారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజ్,బానోతు శ్రావణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,పురం రాజేశం,ముత్యం శంకర్ గౌడ్,పత్తి మధుకర్ రెడ్డి,వెన్నం రజిత రెడ్డి,పంజాల క ృపాసాగర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దన్ను సింగ్, రోళ్ల సతీష్,మిరాజ్, మంద మహేష్ పాల్గొన్నారు.




## ఐలు ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 31: ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు). భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 2026 వాల్ కేలండర్ ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ ఆవిష్కరించారు. గత నాలుగు సంవత్సరాలనుండి ఐలు కోర్టు కేలండర్ తీసుకురావటం అభినందనీయమని అయన అన్నారు.ఈ సందరరేగా ఐలు కోర్టు పాకెట్ కేలండర్ ను కూడా జిల్లా జడ్జి చేతుల మీదుగా విడుదల చేశారు.కేలండర్ ఆవిష్కరణ అనంతరం ఐలు ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జడ్జి కేక్ కటింగ్ చేశారు.ఈ కార్యక్రమానికి ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కవిత,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత,రెండవ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ రవి కుమార్ ,మణుగూరు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సూరెడ్డి,కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి భాగం మాధవ రావు,ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాం ప్రసాద్, ఐలు జిల్లా అధ్యక్షులు యమ్.వీ. ప్రసాద రావు ,ఐలు రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు ,కటికం పుల్లయ్య మీసాల వెంకటేశ్వర్లు, ఐలు మహిళా వింగ్ కమిటీ సభ్యులు గాదె సునంద జి.కే.అన్నపూర? కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రావిలాల రామా రావు,కిలారు పురుషోత్తం రావు,కోర్టు కమిటీ నాయకులు దుంద్రు రమేష్ నంబూరి రామక ృష? దూదిపాల రవి కుమార్ తెల్లబోయిన రమేష్ ఉప్పు అరుణ్ పగిడిపల్లి రవి దేశబోయిన రాజేందర్ అభిషేక్ కోర్సా పాపా రావు మణుగూరు కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పోశం భాస్కర్, రామ్మోహన్ భద్రాచం కోర్టు కమిటీ అధ్యక్షుడు బండారు అరుణ్ చంద్ పాల్గొన్నారు



## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం
### సీత్యా తండ సర్పంచ్

మాదుగులపల్లి డిసెంబర్ 31 (వాయిస్ టుడే): సర్పంచ్ ఎలక్షన్లలో సీత్యా తండా గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ గ్రామ సర్పంచ్ బుధవారం డి-40 కాల్వ పూడి పోవడంతో సుమారు లక్ష రూపాయలవ్యయం తో తన సొంత నిధులతో పూడికతీత తీయించడం జరిగిందని సర్పంచ్ రాయారపు ఉమారాణి వెంకన్న తెలిపారు ఈ సందరరేగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు గ్రామంలో ఎలాంటి అభివ ృద్ధి కార్యక్రమాలు కావాలన్నా కూడా ముందు ఉండి గ్రామాన్ని అభివ ృద్ధి పదంలో నడిపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు,రైతులు పాల్గొన్నారు.



## కుక్కడం సర్పంచ్‌కు ఘనసన్మానం


మాడుగుల పల్లి డిసెంబర్ 31 (వాయిస్ టుడే ): మండలంలోని కుక్కడం గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన ఊర ప్రసన్న రాబర్ట్ లను అభంగాపురం మాజీ సర్పంచ్ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా శాలువ కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ గంగాధర్, వార్డ్ మెంబర్ సుశీల, జనార్ధన్ , చంటి , ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



తొర్రూరు, డిసెంబర్ 31 వాయిస్ టుడే : టిపిటిఎఫ్ తొరూరు మండల శాఖ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర సంఘ క్యాలెండర్ ను బుధవారం జెడ్పిహెచ్ఎస్ తొర్రూర్ హైస్కూల్లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కౌన్సిలర్ సోమారపు ఐలయ్య, రాష్ట్ర ఉపాధ్యాయదర్శిని సంపాదకవర్గ సభ్యులు సూరం ఉపేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష?వర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ టిపిటిఎఫ్ ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించడానికి ఎల్లవేళలా క ృషి చేస్తుందని, ఉపాధ్యాయులకు రావాల్సినటువంటి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు డిఏలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

## పంటలకు ఆరు తడులకు మూడు నెలలు నీరు విడుదల
### రోజూ 5000 క్యూసెక్కులు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ



కరీంనగర్,డిసెంబర్ 31(వాయిస్ టుడే):దిగువ మానేరు డ్యామ్ నుండి కాకతీయ కాలవకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీరు విడుదల చేశారు.ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆయన స్విచ్ఛాన్ చేసి నీటి కాలువలోకి విడుదల చేశారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ మానేరు డ్యామ్ కింద గల సాగులో ఉన్న ఆయకట్టు రబీ(యాసంగి) పంటలకు సాగునీరందించాలనే ఉద్దేశంతోనే కాకతీయ కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 3,04,875 ఎకరాల్లో ఐడీ పంటలు,3,85,820 ఎకరాల్లో తడి పంటలు వెరసి 6,90,695 ఎకరాల ఆయకట్టుకు 45.175 టీఎంసీల నీటి అవసరమని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. అందులో భాగంగానే ఇవాల్టి నుంచి మార్చి మాసాంతం వరకు ప్రతి రోజు 5000క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తామన్నారు.

## కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ వినయ్ కుమార్



మాదుగుల పల్లి డిసెంబర్ 31 (వాయిస్ టుడే): నల్గొండ జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బడుగుల చంద్రశేఖర్ ను బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో మాడుగులపల్లి పశు వైద్యశాల డాక్టర్ రుద్రాక్షి వినయ్ కుమార్ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందరరేగా వినయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా అభివ ృద్ధికి క ృషి చేయాలని నల్గొండ జిల్లా వాస్తవ్యులు అయినందున అందరికీ అన్ని డిపార్ట్మెంట్లకు అందుబాటులో ఉండాలని ఈ విధంగా కోరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూముల ఆక్రమణలు సహించేది లేదు : యార్లగడ్డ

## దావాజీగూడెం రోడ్డు ఆక్రమణలు తొలగించండి



గన్నవరం : గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఆక్రమణలు సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆక్రమణదారులను హెచ్చరించారు. బుధవారం ఉదయం బుద్దవరం, కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందరరేగా ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వాటి పరిష్కారం వివరాలను ఆరా తీశారు. ప్రజల అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. దావాజీగూడెం గ్రామం నుండి గన్నవరం వరకు రహదారి ఆక్రమణల పాలైందని, ఆక్రమణలు తొలగించాలని స్థానికులు పెద్ద ఎత్తున ఫిర్యాదులు చేయగా వాటిపై స్పందించిన ఎమ్మెల్యే దావాజీగూడెం నుండి గన్నవరం వరకు కాలినడకన తిరిగి రహదారి ఆక్రమణలను పరిశీలించారు. ఆక్రమణలతో రహదారి కుచించుకుపోవడాన్ని పరిశీలించిన యార్లగడ్డ తక్షణమే ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గాంధీ బొమ్మ కూడలి నుంచి పోలీస్ స్టేషన్ వరకు రహదారి విస్తరణ పనులను పరిశీలించి సత్వరమే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే యార్లగడ్డ మీడియాతో మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములు గుర్తించి విడగొట్టాలని అధికారులు ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెండు జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినా ఈ కమిటీలు ఇంకా రంగంలోకి దిగకపోవడం పట్ల విస్మయం వ్యక్తం చేశారు. అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములను ఎట్టి పరిస్థితులను కాపాడుతామని స్పష్టం చేసారు. గన్నవరంలో 17 ఎకరాల ఆక్రమణలను తొలగించి భూమిని స్వాధీనం చేసుకున్న తహసిల్దార్ శివయ్యను యార్లగడ్డ అభినందించారు. రామవరపాడు నుండి బొమ్ములూరు వరకు గల జాతీయ రహదారిపై గత ఏడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 84 మంది మ ృత్యువాత పడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి సాఫ్ట్వేర్ శిక్షణ తీసుకుంటున్న నిరుద్యోగ యువతీ యువకులకు ప్రయోజనం కల్పించేందుకు హెచ్ సి ఎల్ ఫౌండేషన్ సహకారంతో కేసరపల్లి గ్రామ సచివాలయం భవనం పైన ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు యార్లగడ్డ చెప్పారు. ఇంజనీరింగ్ పాస్ అయిన విద్యార్థులతో పాటు బీఎస్సీ కంప్యూటర్స్ చదివిన విద్యార్థులకు ఇక్కడ సాఫ్ట్వేర్ లో అధునాతన కోర్సుల్లో నైపుణ్య శిక్షణ ఇస్తారని వివరించారు. నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వస్తున్నాయన్నారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే వెంకట్రావు చొరవతో మండల కేంద్రమైన బాపులపాడు ఏర్పాటు చేస్తున్న సెంట్రల్ లైటింగ్ను కొత్త సంవత్సరం మొదటి వారంలో ప్రారంభించనున్నట్లు ఈ సందరరేగా ఎమ్మెల్యే వెంకట్రావ్ తెలిపారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే యార్లగడ్డ కు విన్నవించగా సత్వరమే వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, చిరుమామిళ్ల సూర్యం, గన్నవరం, విజయవాడ రూరల్ మండల టిడిపి అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, గొద్దళ్ళ చిన్నరామారావు, టీడీపీ నాయకులు ఆళ్ల వెంకట గోపాలక ృష?రావు, మూల్పూరి సాయి కళ్యాణి, బోడపాటి రవి, గుజ్జర్లపూడి బాబురావు, మేదేపల్లి రమ, బుస్సే నాగప్రసాద్ యనమదల సతీష్, పాలడుగు నాని, అన్నే హారిక ృష?, పండేటి చిరంజీవి, గొంది నరేంద్ర, దేవినేని సులోచన, జనసేన పార్టీ నాయకులు చిమట రవివర్మ, పచ్చిపాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా ప్రియదర్శిని ఉడాన్ శానిటరీ ప్యాడ్స్ పంపిణీ
### జహిరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆస్మా



ఝరాసంగం డిసెంబర్ 31 (వాయిస్ టుడే) : జహిరాబాద్ ఇందిరా ప్రియదర్శిని ఉడాన్ కార్యక్రమంలో భాగంగా జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. అస్మా. ఆధ్వర్యంలో చిరాగ్‌పల్లి. బుచినెల్లి గ్రామాల బాలికలకు శానిటరీ ప్యాడ్స్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. అల్కా లంబా. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు. సునీత రావు.ఆదేశాల మేరకు ఈ సేవా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి నెలా నియోజకవర్గంలోని 500 మంది బాలికలకు ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందజేస్తూ, మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే తమ లక్ష్యమని మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా. పేర్కొన్నారు. ప్రతి ఆడపిల్లకు విద్య, ఆరోగ్యం, నైపుణ్యం. ఆత్మవిశ్వాసం పెంచే అవకాశాలు కల్పించేందుకు మహిళా కాంగ్రెస్ నిరంతరం పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకులు అసిఫా బేగం, పద్మమ్మ, శామలా, భవాని పాల్గొన్నారు.